THE WORD OF TRUTH

# సత్యవాక్కు

క్రైస్తవ మాసపత్రిక

# రేడియో శ్రీలంక ద్వారా క్రీస్తు సంఘముల
# సువార్త ప్రసారములు

**తెలుగు — SATYA VANI**

ప్రతి ఆది, మంగళ, గురు, శుక్ర, శనివారాల్లో
మధ్యాహ్నం గం 2-30 కు

**హిందీ — SATYA SUSAMACHAR**

| | |
|---|---|
| మంగళవారము<br>గురువారము<br>శుక్రవారము | 9_00 to 9-15 p. m. |
| ఆదివారము | — 1-30 to 1-45 p. m. |

**ఇంగ్లీషు — THE VOICE OF TRUTH**

ఆదివారము —9-30 to 9-45 p. m.
మంగళవారము — 9-30 to 9-45 p. m.

**తమిళం — SATYA VAZHI**

మంగళవారము — 5-30 to 5-45 p. m.
గురువారము — 6-45 to 7-00 p. m.
శుక్రవారము — 6-45 to 7-00 p. m.

**మలయాళం — THE VOICE OF TRUTH**

మంగళవారము — 3-45 to 4-00 p. m.
శుక్రవారము — 3-45 to 4-00 p. m.

ఈ కార్యక్రమములను అందరు వినండి. అందరికి విన్పించండి.

తెలుగు, ఇంగ్లీషు భాషలలో లభ్యమగు ఉచిత బైబిలు కరస్పాండెన్సు కోర్సు కొరకు ఈ దిగువ చిరునామాకు వ్రాయండి.

**SATYA VANI**
P. O. Box 80, KAKINADA-533 001

Razan Press, Kakinada.

# సత్యవాక్కు

## క్రైస్తవ మాసపత్రిక

**P. O. Box. 80, KAKINADA-533 001.**

*Editor* — J. C. CHOATE

*Managing Editor* — JOSHUA GOOTAM

Pleading for restoration of pure New Testament Christianity.

సంచిక **7** ఫిబ్రవరి **1982** సంపుటి **2**


## సంపాదకీయము

### నీ సహోదరులను మోసగించవద్దు

### *( Don't Take Advantage of your Brethren )*

సత్య సువార్త ఆంధ్రప్రదేశ్ కు తీసికొనిరాబడి చాల సంవత్సరములై పోయినది. అప్పటి నుండి మన ప్రభువు సంఘము ఆంధ్ర అంతటిలోను వ్యాపించి యున్నది. అనేకులు మార్పు జెందారు. మరియు అనేక స్థానిక సంఘములు స్థాపించబడినవి. డినామినేషన్లలో యున్న వేలకొలది మన మిత్రులు క్రైస్తవులయ్యారు. మేము చాల ముందుకు వచ్చాము గాని మేము వెళ్ళవలసినది ఇంకా చాల ఉన్నది. మొదటిలో వలెనే ప్రభువు పని అభివృద్ధి చెందుచూ యుండగలదు. అట్లయితే ఈ రాష్ట్రములో క్రీస్తునందున్న విశ్వాసులందరికంటె క్రీస్తు సంఘ సభ్యుల సంఖ్య ఒకానొక దినమందు ఎక్కువ కాగలదు. మేము మీ స్థానిక సహోదరుల వలెనే అమెరికా సహోదరులను, కెనడా సహోదరులను ఎక్కువ ఆప్యాయతతో చూచెదరని, గౌరవించెదరని నేనెరుగు

దును. ఇదంతయు సాధ్యమవడానికి ఈ విదేశీ సహోదరులు చేసిన సహాయము శ్లాఘనీయ మైనది.

గత సంవత్సరాల్లో ఈ విదేశీ సహోదరులు క్రీస్తు సువార్తను బోధించుటకు, ఉపదేశించుటకు మీ రాష్ట్రమునకు వచ్చుట మాత్రమే గాకుండ వారు తమ ద్రవ్యమునుకూడా ఈపనిలో ఎక్కువ వినియోగించిరి. ఇది స్థానిక సువార్తికులకు సపోర్టు ఇచ్చుటద్వారా, తుపానులు అగ్ని ప్రమాదములు మొదలగు విపత్తులలో సహాయము చేయుట ద్వారా, తెలుగులో క్రైస్తవ సాహిత్యము నందించుటద్వారా, రేడియో ప్రసారముల నందించుట ద్వారా వినియోగించబడెను. మన తెలుగు సహోదరులలో అనేకులు, అట్టి సహాయమును అత్యంత గౌరవముతో అందుకొని యుండిరి. అయితే దీనినంతటిని కొందరు అపార్థము చేసికొనుచున్నారు. తమవిదేశీ సహోదరులకు చాలాడబ్బు ఉన్నదని వారు ఊహించుకొందురు మరియు తమ వ్యక్తిగత అవసరముల నిమిత్తము దొరికినంత మట్టుకు సంపాదించుకొనుటకు వారు అన్ని రకములైన ఉపాయములను పన్నుగడలను ఉపయోగింతురు. ఈ దుర్వినియోగము వలన కొందరు ధనికులయ్యారు. కొందరు సపోర్టు పొందుదురు గాని పని మాత్రము చేయరు. కొందరు తమకు తామే నియమించుకొనిన స్థానములను (పదవులను) అలంకరింతురు మరియు వారి ఏరియాలో యున్న సహోదరులను కంట్రోలు చేయ ప్రయత్నింతురు. దీనియంతటి ఫలితముగా సంఘము దెబ్బతినుచున్నది. సభ్యులు కానివారు ఇట్టి వారి యెడలను, వారు సభ్యులై యున్న సంఘము యెడలను గౌరవము కోల్పోవుదురు. ఇది సహోదరులమధ్య ద్వేషమును మత్సరమును కల్పించుచున్నది. ఎవడు ఎంత సంపాదించగలడో యను దానిని గూర్చి నిరంతర సంఘర్షణ కొనసాగుచున్నది. క్రీస్తు సువార్త కొరకని ఉద్దేశించబడిన ధనము ఎవరో ఒకని జేబులోనో లేక బ్యాంక్ లోనో నిల్వ యుండిపోవుచున్నది. కొందరు అమెరికా వెళ్లుటకొరకు సరిపడినంత

సహాయము సంపాదించుకొని వెళ్ళి అక్కడ వారి పనికొంకు సపోర్టును వెదుకుదురు. ఇది ఇలాగున జరుగుచునే యున్నది. ఈ సహోదరులు తమకు సహాయము చేయుచున్న సహోదరుల చేతులను కొరుకుచున్నట్లుగాని, ఇప్పుడో మరెప్పుడో వారి పనులవలన నాశనకరమైన ఫలితము కలుగుననిగాని గ్రహించి యున్నట్లగుపడదు.

ఇంకా విచారకరమైన సంగతి యేమంటే ఈ సహోదరులు బోధించుటకు మాత్రమే తమ కార్యకలాపములను పరిమితము చేయక కుష్టురోగులు, అనాధశరణాలయములు, హాస్టళ్లు మొదలగు వాటికని చెప్పి సహాయము సంపాదించగలమని కనుగొని యున్నారు. అమెరికా సహోదరులకు తుపానులు, వరదలు, అగ్నిప్రమాదములు, కరవులు మొదలగువాటిని గూర్చి తెలియజేసి సులభముగా ధనార్జన చేయవచ్చునని మరికొందరు కనుగొన్నారు. గనుక కొందరు అది నిజమైనను కాకపోయినను సరే నిరంతరము ఇట్టి ఉత్తరాలను వ్రాయుచున్నారు. అమెరికా సహోదరులు కొందరు మొదట్లో వెంటనే సహాయము పంపుదురుగాని ఇట్టి విజ్ఞాపనలు వారు తరుచు అందుకొనుటవలన ఏదో ఒక లోపమున్నదని వారికి సంశయము కలుగుచున్నది. కొంతకాలానికి వారికి జవాబీయరు.

మన ఆంధ్ర సహోదరులలో కొందరు ప్రపంచమంతా యున్న క్రీస్తు సంఘములకు సహాయము నిమిత్తము వ్రాయుచున్నారని వ్యక్తిగతముగా నేనెరుగుదును. కొందరు అమెరికా వెళ్ళి ప్రపంచ క్రీస్తు సంఘముల డైరెక్టరీ నొకదానిని బహుశ సంపాదించి దాని నుండి సంపూర్ణ లాభము పొందుచున్నట్లగుపడుచున్నది. మరి కొందరు ఎయిర్ మెయిల్ ఉత్తరములనే ప్రింట్ చేయించి సహాయమును అభ్యర్ధించుచున్నారు. వారడిగేది సహజముగా ఎక్కువ కాదుగాని సువార్తికులకు కొంచెము, కుష్టురోగులకు కొంచెము, అనాధశరణాలయానికి

కొంచెము మొదలగువాటికి అడుగుదురు. వారు పంపించిన ఉత్తరాన్ని అందుకొన్నవారు, వారి ప్రాంతములో యున్న క్రీస్తు సంఘాలకు ఈ సమాచారమును వ్యాపింప జేయాలనికూడా వారడుగుదురు. దీని యంతటిని బట్టి చూస్తే వారికి చాలధనము వస్తు యుండ వచ్చును. వారికి ఎంతవచ్చిందో తెలిసికొనడానికి బహుశ వారు రోజు పోస్టాఫీసుకు వెళ్లుచు యుండవచ్చును. వారికి వచ్చిన చెక్కులు, మనియార్డర్లు మొత్తము లెక్కపెట్టుకొని వారు బహుశ ఆడబ్బును తమ బ్యాంక్ లో వేసికొందురు. అట్టి బోధకులు ధనవంతు లగుచున్నారు. వారు భూములను భవనములను కొనుక్కొనుచున్నారు. అట్టివారు సంపాదించిన ధనమును ప్రభువు పనిలో వినియోగించేవారు కాదు. వారికి వచ్చేదంతా నిష్కపటముగా వినియోగించుచున్నట్లగుపడు నిమిత్తము వారు కొంత సొమ్మును ఖర్చు పెట్టుదురు. అందువలననే చాలమంది బోధకులను స్థానిక ప్రజలు గౌరవించరు.

దీనినంతటిని నేను కల్పించుచున్నానా? కానేకాదు. అట్లయితే ఇదంతా నాకెలా తెలుసు? ప్రపంచ మంతటి నుండి ఇట్టి బోధకులను గూర్చి విచారణచేయు ఉత్తరములు తరుచు నాకు వచ్చుచున్నందువలన నాకు తెలుసు. ఒక్కొక్కసారి ఈ విదేశీసహోదరులు తమకు వచ్చిన ఉత్తరాన్నే నాకు పంపించుదురు. ఈ సహోదరులు నమ్మకమైనవారా? మంచిపని చేయుచున్నారా? యని వారడుగుదురు. ఇది విచారకరమేగాని వారు కాదని నేను జవాబీయవలసి వచ్చుచున్నది. చాల మంచిపని చేయుచున్న మంచి సహోదరులనేకు లున్నారని నాకు తెలుసుగాని వీరుమాత్రము కాదు. వీరు సహాయము కొరకు ఎవరికి వ్రాయుచున్నారో వారిని మోసము చేయుచున్నారు. అట్లు చేయుటలో వారు భారతదేశములోను, ప్రపంచమందంతటా కూడ క్రీస్తు సువార్త వ్యాప్తికి హాని కలుగ జేయుచున్నారు.

అట్టి బోధకులను గూర్చి విచారణచేయు ఉత్తరములు దక్షిణ

ఆఫ్రికా, నార్వే, బెల్జియం, హాలెండ్, ఇంగ్లాండ్, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజీలేండ్ మొదలగు దేశముల నుండి వచ్చినవి అట్టి ఉత్తరములను వ్రాయుచున్న బోధకులలో నీవొకడవా? అట్లయితే నేను చెప్పుచున్న దానిని బహుశ నీవు నిర్లక్ష్యముచేసి నీ ఉత్తరాలను వ్రాస్తూనే యుందువు మరియు నీ సహోదరులను మోసగించుచునే యుందువు. అట్టి ఉత్తరాలను వ్రాయుచున్న బోధకులను గూర్చి నీ వెరిగిన యెడల నీ ఏరియాలో యున్న సహోదరులతో ఏకీభవించి అట్టి వారిని బయలు పరచవలెనని నిన్ను ప్రోత్సహించ గోరుచున్నాను. నిజానికి వారు అట్టి అలవాటును విసర్జించి, తమ పాపముల విషయమై మారుమనస్సు పొంది, తమ సహోదరుల నుండి క్షమాపణ నడుగ వలెను. దీనిని చేయుటకు వారు నిరాకరించిన యెడల లేఖనానుసారముగ వారిని హెచ్చరించి, సహవాసము నుండి వారిని తొలగించ వలెను. ఇందు నిమిత్తమైన వార్తను సహోదరులందరికి తెలియ జేయ వలెను.

ఇట్టి దుర్వినియోగదారులను అరికట్టకపోయిన యెడల, కొంత కాలానికి వచ్చే సహాయము అంత ఆగిపోవును. వీరివలన నిష్కపటముగ సహృదయముతో క్రీస్తు సువార్త ప్రకటించువారు సహా దెబ్బ తిందురు. వీరిని వ్యతిరేకించక పోవుటవలన, వారి దురలవాట్లను అరికట్టకపోవుటవలన అన్నిచోట్ల యుండు సహోదరులందరు దెబ్బతిందురు.

ఈ సంగతులను, ఒక తీవ్రమైన సమస్యను పరిష్కరించుటకే గాని ఎవరినైనా గాయపరచుటకు నేను వ్రాయుట లేదు. నీవు క్రీస్తును ప్రేమించి, సహోదరుల నుండి మన్ననను గౌరవమును పొందగోరుచున్న యెడల నీవు స్థానిక సహోదరుల యెడలను, విదేశీ సహోదరుల యెడలను నిష్కపటముగ యుందువనియు, నీ కీయబడిన సహాయం ఎందు నిమిత్తము ఈయబడెనో దానిని అందు నిమిత్తమే వినియోగించెదవని, లేని కారణాలకు ధనార్జనచేసి దానిని దుర్వినియోగపర్చ

వారిని అరికట్టుటకు ప్రయత్నించెదవని నా నిరీక్షణ. నీకు తెలిసినను తెలియకపోయినను ఇది నీకుకూడ వర్తించును. ఈ సమస్యను పరిష్కరించుటలో నీవు క్రైస్తవునిగా యుండుదువనియే నా ప్రార్థన. దేవుడు మన కిచ్చిన గొప్ప పనిలో ముందుకు కొనసాగి పోవునట్లు ఈ దురల వాటు వెలికి తేబడి పెరికివేయ బడును గాక.

—జె. సి. ఛోట్.

---

# క్రీస్తు సువార్త
## *( The Gospel of Christ )*

"సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతివానికి మొదట యూదునికి, గ్రీసు దేశస్థునికి కూడ రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది" (రోమా 1:16).

I క్రీస్తు సువార్త యేల ప్రాముఖ్యమైనది?

- a) అది రక్షించుటకు దేవుని శక్తియై యున్నది (రోమా 1:16).
- b) మనము సువార్తవలన రక్షింపబడితిమి (1 కొరింథీ 15:2).
- c) సువార్తకు లోబడని వారిపై ప్రభువు ప్రతిదండన చేయును (2 థెస్స 1:8, 9).
- d) యేసును గూర్చిన శుభవర్తమానము అది (మార్కు 1:1; 2 కొరింథీ 4:3-5).
- e) క్రీస్తు మన పాపముల విషయమై మృతి నొంది మనము నీతిమంతులముగా తీర్చబడునట్లు తిరిగి లేచెనను గొప్ప వర్తమానము అది (రోమా 4:25; 1 కొరింథీ 15:1-4).

II సువార్తను గూర్చిన కొన్ని వాస్తవములు:

- a) సువార్త సత్యము మాత్రమే రక్షించును (మార్కు 16:15, 16; యోహాను 8:32; 17:7). ఏదేను వనములో హవ్వ అబద్ధమును

విని విశ్వసించి దానికి లోబడెను. సువార్త పథకములో మానవుడు ఆ యడుగులను వెనుకకువేసి సత్యమును విని విశ్వసించి దానికి లోబడ వలెను.

b) అపొస్తలులందరు ఒకే సువార్తను బోధించిరి. "మేము మీకు ప్రకటించిన సువార్త గాక మరియొక సువార్తను మేమైనను పరలోకము నుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్తుడవుగాక" (గలతీ 1:8).

c) ఈనాడు సత్య సువార్త బోధకులందరు ఒకే సువార్తను బోధించ వలెను, బోధింతురు.

d) ఒకే ఒక్క క్రీస్తు సువార్త యున్నది (గలతీ 1:7-9).

e) ఈ సువార్తకు విధేయత చూపబడవలెను (1 పేతురు 4:17).
నీ బైబిలును ప్రతిదినము చదువుము.

III క్రీస్తు సువార్త యేమిటి?

a) సువార్త బోధింపబడవచ్చును, ప్రజలకు తమ భాషలో బోధింపబడవచ్చును.

i) "మీరు వెళ్ళి సమస్తజనులకు...బోధించుడి" యని క్రీస్తు చెప్పెను (మత్తయి 28:19).

ii) "నీవును నీ యింటివారును ఏ మాటలవలన రక్షణపొందుదురో ఆ మాటలు పేతురు నీతో చెప్పునని" కొర్నేలీకి దేవదూత తెలియజేసెను (అపొ.కా. 11:14).

b) విశ్వసించుటకు సువార్తలో వాస్తవము లున్నవి. అవి క్రీస్తు యొక్క మరణము, సమాధి, పునరుత్థానములు (1 కొరింథీ 15:1-4).

c) విధేయత చూపుటకు సువార్తలో ఆజ్ఞలున్నవి:

i) యేసు ప్రభువునందు విశ్వాసముంచుము (అపొ. కా. 16:31).

ii) ప్రతి పాపమును గూర్చి మారుమనస్సు నొందుము (లూకా 13 : 3).

iii) పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము నొందుము (అపొ. కా. 22:16; 2:38).

d) అనుభవించుటకు సువార్తలో వాగ్దానము లున్నవి :

i) పాపములక్షమాపణ (అపొ. కా. 2:38).

ii) పరిశుద్ధాత్మ వరము (అపొ. కా. 2:35; 5:32).

iii) నిత్యజీవ నిరీక్షణ (1 యోహాను 2:25).

IV) సువార్త యెవరి కొరకు ?

a) అది సత్యమును విశ్వసించి విధేయత జూపగల ప్రతివానికొరకు (మార్కు 16:15; మత్తయి 28:19; హెబ్రీ 2:9).

b) ఈ దిగువ నుదహరించిన వారిని సువార్త రక్షించెను :

i) నరహంతకులను — క్రీస్తును సిలువ వేసినవారు (అపొ. కా. 2).

ii) దేవదూషకుని — సౌలు (అపొ. కా. 22).

iii) గారడీవానిని — సీమోను (అపొ. కా. 8:9-13).

iv) అవినీతిపరులను — కొరింథీయులు (1 కొరింథీ 6:9-11).

v) భక్తిపరుని — కొర్నేలీ (అపొ. కా. 10).

c) నీవు విధేయత జూపిన యెడల అది నిన్ను రక్షించును.
క్రీస్తు సంఘమును పరిశోధించుము.

V సువార్త ఎప్పుడు ఆరంభ మాయెను ?

a) మరణమును జయించువరకు క్రీస్తు ఇహపరములయందు నాకు సర్వాధికార మున్నదని చెప్పలేదు (మత్తయి 28:18).

b) ఆయన నామమందు పాపక్షమాపణ ప్రకటింపబడకముందు

ఆయన శ్రమపడి మృతులలో నుండి లేచుట అవసరము (లూకా 24:46-49).

c) సువార్త యెరూషలేములో ఆరంభము కావలసి యున్నది (లూకా 24:49).

d) అపొస్తలులను సర్వసత్యములోనికి నడిపించుటకు పరిశుద్ధాత్ముడు రావలసి యుండెను (యోహాను 14:26).

e) యేసుక్రీస్తు పునరుత్థానుడైన తరువాత పెంతెకొస్తునాడు పరిపూర్ణముగా సువార్త బోధింపబడెను (అపొ. కా. 2).

f) పరిశుద్ధాత్మ నడిపింపువలన అపొ. పేతురు మొదటి సువార్త ప్రసంగమును చేయగా ఇంచుమించు మూడు వేలమంది ప్రభువునకు విధేయులై ఆ దినమందు ఆయన సంఘముతో చేర్చబడిరి (అపొ. కా. 2:38, 41, 47).

VI క్రీస్తు సువార్త యొక్క ఫలము లేమిటి ?

a) హృదయమును పవిత్రపరచునట్టి విశ్వాసమును అది కలుగజేయును (అపొ.కా. 15:9).

b) జీవితమును మార్చునట్టి మారు మనస్సులోనికి అది నడిపించును (2 కొరింథీ 12:21).

c) సంబంధమును మార్చు రీతిగా ఒకడు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందునట్లు అది నడిపించును (గలతీ 3:26, 27).

d) అది ఒకని క్రైస్తవునిగా చేయును (అపొ.కా. 11:26; 26:28; 1 పేతురు 4:16).

e) అది ఒకని క్రీస్తు సంఘసభ్యునిగా చేయును (అపొ. కా. 2:47; మత్తయి 16:18).

క్రీస్తు సువార్తకు లోబడుము!

VII గొప్ప ప్రాథమిక వాస్తవములు :

a) యుక్తవయస్సు కలిగి సువార్తకు లోబడని ప్రతివాడు నశించుచున్నాడు (2 థెస్స 1:7-9; 1 పేతురు 4:17; రోమా 3:23).

b) నశించుచున్న వారిని రక్షించుటకు సువార్త దేవుని శక్తియై యున్నది (రోమా 1:16).

c) నశించుచున్న వారికి సువార్తను అందించు వార్తావాహులు క్రైస్తవులు మాత్రమే (మార్కు 16:15; అపొ.కా. 8:3, 4). క్రైస్తవులకున్న బాధ్యత ఎంత గొప్పదో, నశించుచున్న వారికి సువార్త నందించుటకు నీవు కృషి చేయుచున్నావా?

—W. A. బ్రాడ్ ఫీల్డ్

---

## వీరు లేఖనములు యెరుగక పొరబడుచున్నారు

“ఆదియందు వాక్యముండెను. వాక్యము దేవునియొద్ద ఉండెను. వాక్యము దేవుడై యుండెను” (యోహాను 1:1). “పూర్వకాలమందు నానా సమయములలోను, నానావిధములుగను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈదినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను” (హెబ్రీ 1:1-2). క్రీస్తులో మనకు రక్షణ యున్నది. “మరి ఎవని వలనను రక్షణ కలుగదు. ఈనామమునే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏనామమున రక్షణ పొందలేము” (అపొ. కా. 4:12).

## సువార్తలో యున్న శక్తి

మనలను రక్షించుటకు క్రీస్తు సువార్తలో గొప్ప శక్తియున్నది. “సువార్తనుగూర్చి నేను సిగ్గుపడువాడను కాను, ఏలయనగా నమ్ము ప్రతివానికి మొదట యూదునికి గ్రీసు దేశస్థునికికూడ రక్షణ కలుగ చేయుటకు అది దేవుని శక్తియైయున్నది” (రోమా 1:16). సువార్త అనగా శుభవార్త లేక మంచి వర్తమానము అని అర్థము. క్రీస్తు దని

పోయి, సమాధిచేయబడి, పునరుత్థాను డయ్యెననునది శుభవార్త. అంటే మానవుడు తన పాపములనుండి రక్షింపబడు నిమిత్తము క్రీస్తు చనిపోయెనని అర్థము (1 కొరింధి 15:1-4). "కాగా వినుటవలన విశ్వాసము కలుగును, వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును" (రోమా 10:17). అపొస్తలుడైన పౌలు చెప్పిన మాటలు గమనింతము: "మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను పరలోకమునుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్తుడవునుగాక" (గలతి 1:6-8).

పౌలు తిమోతికి వ్రాయుచూ అతని నిట్లు హెచ్చరించెను: "దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచుకొనుటకు జాగ్రత్తపడుము" (2 తిమోతి 2:15). దేవుని వాక్యమునకు కలుపుటగాని తీసివేయుటగాని చేయరాదు. "ఎవడైనను వీటితో మరి ఏదైనను కలిపిన యెడల ఈ గ్రంథములో వ్రాయబడిన తెగుళ్లు దేవుడు వానికి కలుగజేయును. ఎవడైనను ఈ ప్రవచన గ్రంథమందున్న వాక్యములలో ఏదైనను తీసివేసిన యెడల, దేవుడు ఈ గ్రంథములో వ్రాయబడిన జీవవృక్షములోను పరిశుద్ధ పట్టణము లోను వానికి పాలులేకుండా చేయును" (ప్రకటన 22:18-19). మత శాఖలు బోధించు రీతిగా దేవుడు తన చిత్తమును మనుష్యులకు దర్శనములద్వారాను, కలలుద్వారాను, అద్భుతములద్వారాను తెలియజేయడు. "మరియు మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి, నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును. నమ్మనివానికి శిక్ష విధింపబడును" అని ప్రభువు చెప్పుచున్నాడు (మార్కు 16:15-16). దేవుని చిత్తమేమై యున్నదో అది బైబిలు గ్రంథమందు వ్రాయబడి ఉన్నది. అది పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడినది (యూదా :3). ఆబోధ ఎన్నటికినీ మార్చబడదు.

"ఆకాశమును భూమియును గతించునుగాని నా మాటలు గతింపవు" అని యేసు చెప్పుచున్నాడు (మార్కు 13:31). "దేవుని వాక్యమును విని దానిని గైకొనువారు ధన్యులని యేసు చెప్పెను (లూకా 11:28).

## శాఖలను దేవుడు గుర్తించడు

క్రీస్తును ఆరాధించుటకు కొన్ని శాఖలుగా విభజింప బడవలెనని ఆయన కోరుట లేదు. అట్లు విభజింపబడినవారిని అపొస్తలుడైన పౌలు ఖండించుచున్నాడు. "మీలో ఒకడు నేను పౌలువాడను, ఒకడు-నేను అపొల్లోవాడను, మరియొకడు-నేను కేఫావాడను. ఇంకొకడు-నేను క్రీస్తువాడనని చెప్పుకొనుచున్నారని నా తాత్పర్యము. క్రీస్తు విభజింప బడి యున్నాడా? పౌలు మీకొరకు సిలువ వేయబడెనా? పౌలు నామమున మీరు బాప్తిస్మము పొందితిరా? (1 కొరింథి 1:12-13). "క్రీస్తు తన స్వరక్తమిచ్చి తన సంఘమును సంపాదించెను" (అపొ. కార్యములు 20:28). లోకములో అనేక సంఘము లున్నవిగాని దేవుడు ఒకే సంఘమును గుర్తించుచున్నాడని బైబిలు బోధించుచున్నది. అది క్రీస్తు సంఘము (ఎఫెసీ 4:4; కొలస్స 1:18). అది క్రీస్తు నిర్మించినది. "మరియు నీవు పేతురువు, ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను" (మత్తయి 16:18). సంఘము క్రీస్తు నామమును ధరించుకొన్నది: "క్రీస్తు సంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి" (రోమా 16:16; ఎఫెస్సీ 1:22, 23). "క్రీస్తు సంఘము కొరకై చనిపోయెను" (ఎఫెస్సీ 5:25). "క్రీస్తు సంఘమునకు శిరస్సు అయి ఉన్నాడు" (కొలస్స 1:18). మీరు క్రీస్తు సంఘములో లేని యెడల వెంటనే సత్యమునకు లోబడవలెనని ఆయన కోరుచున్నాడు. నన్ను నిరాకరించి నామాటలు అంగీకరింపనివానికి తీర్పు తీర్చువాడొకడు కలడు. నేను చెప్పు మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చునని యేసు చెప్పుచున్నాడు (యోహాను 12:48).

# సువార్త ఒక్కటే

ఒకే ఒక్క సువార్త యున్నది క్రీస్తు ఒక్కడే యున్నాడు. క్రీస్తు నామమున నేడు అనేక సువార్తలు బోధింపబడుచున్నవి. ఒకడు ఒకటి, మరియొకడు ఇంకొకటి బోధించుచున్నాడు. అయితే సత్య సువార్త ఒకే ఒక్కటి యున్నదని జ్ఞాపక ముంచుకొనుము. బైబిలు యొద్దకే వెళ్ళి క్రీస్తు బోధలను విశ్వసించి విధేయత చూపుట మంచిది. అప్పుడు నీవు సరియైన మార్గములో యుందువు. గ్రహించుకొనడానికి క్రీస్తు సువార్త సూక్ష్మమైనది. రక్షింపబడవలెనని కోరుచున్న యెడల సువార్తకు విధేయత కావలెనని దేవుడు కోరుచున్నాడు.

1) దేవుని వాక్యమును వినుము (రోమా 10:17).

2) క్రీస్తునందు విశ్వాసముంచుము (మార్కు 16 : 16; అపో. కార్యములు 16:31-34).

3) పాపములవిషయమై మారుమనస్సు పొంది క్రీస్తు తట్టు తిరుగుము (అపో. కార్యములు 17:30, 31; అపో. కార్యములు 2:33).

4) క్రీస్తును మనుష్యుల యెదుట ఒప్పుకొనుము (రోమా 10:9-10; మత్తయి 10:32).

5) బాప్తిస్మము పొందుము (మార్కు 16:16; అపో. కార్యములు 2:38; అపో. కార్యములు 22:16). బాప్తిస్మముద్వారా మన పాపములు కడిగివేయబడును. క్రీస్తు తన సంఘమునకు చేర్చుకొనును (అపో. కార్యములు 2:47). అంతమువరకు నమ్మకముగా యుండుము (ప్రకటన 2:10).

—ఎస్. వి. రావు

అయినాపురం.

## సంఘ మనగా ఏమి?

సంఘమును గూర్చి సత్యము చెప్పు గ్రంథము బైబిలు మాత్రమే. కావున పై ప్రశ్నకు జవాబు బైబిలు నుండియే కను గొందము.

క్రొత్త నిబంధనలో (మత్త 16:18) సంఘము (CHURCH) అనుమాట మొదటగా మనము చూచుచున్నాము. క్రీస్తు ప్రభువు నా "సంఘము" అను మాటతో ఆరంభించి తానే తన సంఘము కట్టుదునని చెప్పెను. అది క్రీస్తు మరణ పునరుత్థానముల తరువాత పెంతెకొస్తు దినమందు (క్రీ॥శ॥ 33) మూడువేలమందితో క్రీస్తుచే కట్టబడి అపొస్తులుల బోధయందు, సహవాసమందు, రొట్టె విరుచుట యందు, ప్రార్థన చేయుటయందు, ఎడతెగక వర్ధిల్లుచుండెను (అపొ.కా. 2:37-42). మరియు అనుదినము రక్షణ పొందుచున్నవారిని ప్రభువే ఆ సంఘముతో చేర్చుచుండెను (అపొ.కా. 2:47). ఆ సంఘము క్రీస్తు శరీరము (ఎఫెసీ 1:22-23). సంఘము అను శరీరమునకు క్రీస్తు శిరస్సు (కొల 1:18).

శిరస్సు = క్రీస్తు<br>శరీరము = సంఘము } = క్రీస్తు సంఘము. (రోమా 16:16).

అయితే నేటి దినాలలో మనము చూచుచున్న సంఘములు (DENOMINATIONS) ఏదో ఒక సంవత్సరమందు ఎవరో ఒక నాయకునిచే ఏవో కొన్ని సిద్ధాంతములతో స్థాపించబడి ఏదో ఒక నామముతో పిలువబడుచూ, మానవ ఆలోచన సభలతో నడిపింప బడుచున్నది. ఒకే శరీరము కలిగియున్న క్రీస్తు (ఎఫె 4:4) ఇన్ని భిన్న భిన్న స్థితులుగల సంఘాలు (శరీరములు) కలిగియున్నాడా? క్రీస్తు విభజింపబడలేదుగదా? (1 కొరింథీ 1:13).

నాకు సంఘనామములతోను సిద్ధాంతములతోను పనిలేదు. క్రీస్తు నందు విశ్వాసము కలిగి జీవించిన చాలు అనుకున్నచో క్రీస్తు తన

సంఘమునకు వేరుగా లేదు; శరీరమునకు వేరైన శిరస్సు నుండి ఏమి పొందగలవు ?

క్రీస్తు ఒకని జీవితమున కెంత ముఖ్యమో క్రీస్తు శరీరమైయున్న సంఘముకూడా అంతే ముఖ్యము. గాన ఆ సంఘము క్రీస్తుచే ఒకే సారి స్థాపించబడి సర్వకాల, సర్వదేశ, సర్వావస్థలయందు ఒకే నామము కలిగి ఒకే నాయకత్వము క్రింద ఒకే నిరీక్షణతో వృద్ధి చెందుచున్నది (ఎఫె 4:4-5).

గాన ప్రియ చదువరీ! నీవేసంఘముసం దున్నావో గమనించు కొనుము. అది మానవులచే స్థాపించబడి నడిపింపబడుచున్నచో వ్యర్థ మైన ఆరాధనగా ప్రభువు చెప్పెను (మత్త 15:7-9). గనుక క్రీస్తు సంఘమును గూర్చి విపులముగా తెలిసికొని క్రొత్త నిబంధన సత్యము ననుసరించి ఆరాధించుటకుగాను ఈరోజే త్వరపడుము.

—తామస్ జాన్సన్ గూటం
పాచిపెంట.

---

## సబ్బాతు సంగతి యేమిటి?-3

*( What about Sabbath? )*

—ఆల్బర్టు గార్డనర్

### సబ్బాతు ప్రయోజనము

ఏడవ దిన విశ్రాంతి యొక్క ప్రయోజనమును గూర్చి మనము ఆలోచించునప్పుడు, అది సబ్బాతు ఆచరణ యొక్క ఆరంభమును గూర్చి తెలియజేయును : "నీవు ఐగుప్తు దేశమందు దాసుడవై యున్న పుడు నీ దేవుడైన యెహోవా బాహు బలముచేతను చాచిన చేతి

చేతను నిన్ను అక్కడనుండి రప్పించెనని జ్ఞాపకము చేసికొనుము. అందుచేతను విశ్రాంతి దినము ఆచరింపవలెనని నీ దేవుడైన యెహోవా నీకు ఆజ్ఞాపించెను" (ద్వితీ 5:15).

ప్రజలు బానిసత్వములో లేకముందు వారు బానిసలుగా యున్నట్లు సబ్బాతు వారికి ఎట్లు జ్ఞాపకము చేయును? దేవుడు వారిని బానిసత్వము నుండి విడిపించుటలో చేసిన మేలును, వారి విమోచనను ప్రజలు మరచిపోదురని దేవు డెరుగును గనుక వారు ఆచరించు నిమిత్తము ఆయన వారికి సబ్బాతు చట్టము నిచ్చెను.

దేవుడు చేసిన కొన్ని ప్రాముఖ్య సంగతు లున్నవి. ప్రజలు వాటిని జ్ఞాపక ముంచుకొనవలెనని ఆయన కోరుచున్నాడు. జలప్రళయము తరువాత సమస్త శరీరులు ప్రవాహము వలన ఇకను లయపరచబడరు అని దేవుడు నోవహుకు వాగ్దానము చేసెను. ఆ వాగ్దాన గురుతుగా మేఘములో ఆయన తన ధనస్సు నుంచెను (ఆది 9:11). ఆ ధనస్సును మేఘములో ఇప్పుడుకూడ మనము చూచునప్పుడు ఆ వాగ్దానమును మనము జ్ఞాపక ముంచుకొందుము. మన కొరకు చనిపోవు నిమిత్తము దేవుడు తన కుమారుని పంపెను. ఈ గొప్ప శ్రమను, బలి మార్గమును జ్ఞాపక ముంచుకొను విధానము ఏదియు లేని యెడల మానవుడు దానిని మరచిపోవును. యేసు చనిపోకముందు ఆయన ప్రభురాత్రి భోజనము నిచ్చెను (1 కొరింథీ 11:23-30). యేసును, ఆయన మరణమును జ్ఞాపక ముంచుకొనుట కొరకు దానిలోని రొట్టెను తిని, ద్రాక్షారసమును త్రాగవలెనని ఆయన హెచ్చరించెను. దీనిని ప్రతి ఆదివారము మనము జరిగించుచు ఈ ప్రాముఖ్య సత్యమును మన ముందు ఉంచుకొందుము. మనము మరచిపోరాదు!

ఐగుప్తు నుండి దేవుడు వారిని ఎట్లు విమోచించెనో ఇశ్రాయేలీయులు జ్ఞాపక ముంచుకొను నిమిత్తము ఆయన సబ్బాతును ఒక జ్ఞాపకార్థముగా వారిముందు ఉంచెను. 'అందుచేతను విశ్రాంతి దినము

ఆచరించవలెనని నీదేవుడైన యెహోవా నీకు ఆజ్ఞాపించెను. పది ఆజ్ఞలు ఈయబడక రెండు వారముల ముందు నిర్గమ 16 లో విశ్రాంతి దినము ఆచరింపబడుట వారు ఐగుప్తు నుండి విమోచింప బడిన తరువాతనే జరిగెను.

ఐగుప్తు నుండి తాము విమోచింప బడిన వాస్తవమును జ్ఞాపక ముంచుకొనుట కొరకు యూదులకు సబ్బాతు ఈయబడెను గనుక, దానిని అన్యుడు ఎందుకు ఆచరించును? వారు ఐగుప్తు నుండి విమోచింపబడిరా? దానిలో వారికి ఉన్న భావమేమిటి? నీది కాని దేశము యొక్క స్వాతంత్ర్య దినము నాచరించుటలో ఎంత భావ ముండునో దానిలో వారికి అంత భావ ముండును. సబ్బాతు ఆరంభములోను, ప్రయోజనములోను యూదులది.

## ఎవరికి ఈయబడెను?

"మోషే ఇశ్రాయేలీయుల నందరిని పిలిపించి యిట్లనెను. . .మన దేవుడైన యెహోవా హోరేబులో మనతో నిబంధన చేసెను" (ద్వితీ 5:1, 2). అట్లని చెప్పుచు అప్పుడు పది యాజ్ఞలను వివరించి 12వ వచనములో సబ్బాతును గూర్చిన ఆజ్ఞను చెప్పెను. ఇశ్రాయేలీయులతో చేసిన నిబంధనలో సబ్బాతు ఒక భాగమై యున్నట్లు ఆ వివరణ విపులముగా యున్నది. అది మానవులందరికీ ఈయబడిన నిత్య నిబంధన కాదుగాని అది ఇశ్రాయేలీయులు ఐగుప్తు నుండి పొందిన విమోచనను జ్ఞాపక ముంచుకొను నిమిత్తము యూదులకే ఈయబడిన ఆజ్ఞయై యున్నది.

## అది ఒక గురుతు

మోషే సీనాయి కొండపై యున్నప్పుడు సబ్బాతు ఒక గురుతుగా యుండునని దేవు డతనికి బయలు పరచెను. "నాకును ఇశ్రాయేలీయులకును అది ఎల్లప్పుడును గుర్తై యుండును; ఏలయనగా ఆరు

దినములు యెహోవా భూమ్యాకాశములను సృజించి ఏడవ దినమున పని మాని విశ్రమించెను" (నిర్గమ 31:17). అది దేవునికి ఇశ్రాయేలీయులకును మధ్య ఒక గురుతు. అది మానవు లందరికిని దేవునికిని మధ్య నున్న గురుతు కాదు. అది వారు తమ విమోచనను జ్ఞాపక ముంచుకొనుట కీయబడెను. అది వారి మధ్య నున్న ఒక గురుతు. దేవుడు నోవహుతో ఒక నిబంధన చేసెను. ఆ నిబంధనకు గురుతుగా మేఘములో ఒక ధనస్సు నిచ్చెను. అది "నాకును సమస్త శరీరులకును మధ్య నేను స్థిరపరచిన నిబంధనకు గురుతు" అని ఆయన చెప్పెను (ఆది 9:17). అయితే సబ్బాతును ఇచ్చినప్పుడు "అది నాకును ఇశ్రాయేలీయులకును ఎల్లప్పుడును గురుతై యుండునని" ఆయన చెప్పెను.

## నిత్యము, ఎల్లప్పుడు, తర తరములు

సబ్బాతును ఇప్పుడు కూడ ఆచరించవలెనని బోధించువారు, నిర్గమ 31:13-17 ను చూపించి వారి ఆచారము సరియైనదే యని సమాధానము చెప్పుదురు. "ఇశ్రాయేలీయులు తమ తరతరములకు విశ్రాంతి దినాచారమును అనుసరించి ఆ దినము నాచరింపవలెను; అది నిత్య నిబంధన. నాకును ఇశ్రాయేలీయులకును అది ఎల్లప్పుడును గురుతై యుండును" (నిర్గమ 31:16, 17).

సమస్తమై పోయిన మిగిలిన విషయములను గూర్చి చెబుతు మోషే ఇదే మాటలను వినియోగించెను: "మరియు సాయంకాలమందు అహరోను ప్రదీపములను వెలిగించినప్పుడు దానిమీద ధూపము వేయవలెను. అది మీ తరములకు యెహోవా సన్నిధిని నిత్యమైన ధూపము" (నిర్గమ 30:3). ధూపార్పణలు సిలువ యొద్ద అంతమాయెనని ఎడ్వంటిస్టువారు కూడ అంగీకరింతురు. అయితే మీ తరములకు నిత్యమైన ధూపము అని మోషే చెప్పెను. అది యూదుల యుగములోనే నిత్యము ఉండునని అతని ఉద్దేశ్యము. అది సిలువ యొద్ద అంతమాయెను.

యాజకత్వపు విధి నిత్యమైనది (నిర్గమ 29:9). అది తరతరములకు, నిత్యము ఉండు యాజకత్వము (నిర్గమ 40:15). ధూపములు వేయుచు, దహనబలుల నర్పించుచు, మందిరములో (గుడారములో) పనిచేయు యాజకులను మనము కలిగి యుండవలెనా? కాదు. వారు యూదుల యుగమందంతటను తరతరములు, నిత్యము ఉండువారు.

పస్కా ఒక జ్ఞాపకార్థ చిహ్నము. "కాబట్టి ఈ దినము మీకు జ్ఞాపకార్థమైన దగును. మీరు యెహోవాకు పండుగగా దాని నాచరించవలెను; తరతరములకు నిత్యమైన కట్టడగా దాని నాచరించవలెను" (నిర్గమ 12:14). మనము ఇప్పుడు కూడ మొదటి నెలలో పదునాల్గవ దినమున పస్కా పశువును వధింపవలెనా? అది తరతరములకు, నిత్యము ఉండవలసినదిగదా? నిత్యము అనినప్పుడు అది ఎంతకాలము మట్టుకో చెప్పబడెను. అది వారి తరతరములకు ఉండవలెను. లేదా యూదా యుగకాలమంతయు ఉండవలెనని యర్థము.

సబ్బాతు మీ తరములలో, ఎల్లప్పుడు, నిత్యము ఉండునట్టిది. ధూపార్పణలు, యాజకత్వపుపని, పస్కా యున్నంతకాలము అది ఉండును. అవి అంతమైన యెడల సబ్బాతుకూడ అంతమాయెను. నిజానికి వీటివలె సబ్బాతుకూడ యూదుల యుగములో ఆచరణలో యుండెను. అది సిలువ యొద్ద అంతమాయెను. ధర్మశాస్త్రపు విధులు, సబ్బాతు కలసి నిలబడును లేదా పడిపోవును. "ఇదియుగాక యాజకులు మార్చబడిన యెడల అవశ్యముగా యాజక ధర్మము సహా మార్చబడును" (హెబ్రీ 7:12).

## "విశ్రాంతి దినము ఎప్పుడై పోవును ?"

యెహోవా ధర్మశాస్త్రము, మోషే ధర్మశాస్త్రము అనునవి ఒకే ధర్మశాస్త్రమున కీయబడిన రెండు పేరులని మనము గమనించితిమి. అంటే యూదుల కీయబడినది ఒకే ఒక్క ధర్మశాస్త్రము గనుక,

ధర్మశాస్త్రము ఎత్తివేయ బడెను లేక కొట్టివేయబడెను అని క్రొత్త నిబంధన లేఖకులు చెప్పునప్పుడు, ఆ ఒకే ధర్మశాస్త్రము అంతమాయె నని మనము గ్రహించుకొన గలము. సబ్బాతు నిజముగా ఎప్పుడు అంతమాయెనో ఇప్పుడు తెలిసికొందము: "తూము చిన్నదిగాను రూపాయి యెక్కువదిగాను చేసి, దొంగత్రాసుచేసి మనము ధాన్యమును అమ్మునట్లు అమావాస్య ఎప్పుడై పోవునో, మనము గోధుమలను అమ్మకము చేయునట్లు విశ్రాంతిదినము ఎప్పుడు గతించిపోవునో యని చెప్పుకొను వారలారా, దరిద్రులను వెండికి కొనునట్లును పాదరక్షల నిచ్చి బీదవారిని కొనునట్లును, చచ్చు ధాన్యమును మనము అమ్మ దము రండని, విశ్రాంతిదిన మెప్పుడై పోవునో అని చెప్పుకొను వార లారా, ఈ మాట ఆలకించుడి" (ఆమోసు 8:5, 6).

ఆమోసు కాలమునాటికి యూదులు సబ్బాతును, దానితో గల నిర్బంధములను వదలుకోగల్గిన యెడల వారు వ్యాపారము చేసి లాభము సంపాదించెద మనుకొనిరి. "విశ్రాంతి దిన మెప్పుడై పోవునో?" యను నది వారి ప్రశ్న.

ఆమోసు వారి ప్రశ్నకు జవాబిచ్చెను: "ప్రభువైన యెహోవా సెలవిచ్చున దేమనగా ఆదినమున (అనగా సబ్బాతు గతించిపోవు దిన మున) నేను మధ్యాహ్న కాలమందు సూర్యుని అస్తమింప జేయు దును. పగటి వేళను భూమికి చీకటి కమ్మ జేయుదును" (ఆమోసు 8:9). మధ్యాహ్న కాలమందు సూర్యుడు అస్తమించు నప్పుడు, పగటివేళ భూమికి చీకటి కమ్మునప్పుడు విశ్రాంతి దినము అంతమై పోవునని ఈ దివ్య ప్రేరిత లేఖకుడు వక్కాణించుచున్నాడు.

అది ఎప్పుడు జరిగెనో నిర్ణయించుటకు నీ కేమైనా కష్టముగా యున్నదా? "అప్పుడు రమారమి మధ్యాహ్న మాయెను. అది మొదలుకొని మూడు గంటల వరకు ఆదేశ మంతటిమీద చీకటి కమ్మెను. సూర్యుడు అదృశ్యు డాయెను; గర్భాలయపు తెర నడిమికి

చినిగెను" (లూకా 23 : 44, 45). యేసు మధ్యాహ్న కాలమందు చనిపోయెను. సూర్యుడు తన కాంతి నిచ్చుటకు తిరస్కరించెను.

మధ్యాహ్న కాలమందు సూర్యుడు అస్తమించి నప్పుడు విశ్రాంతి దినము అంత మాయెను. యేసు సిలువపై మరణించి నప్పుడు మధ్యాహ్న కాలమందు సూర్యుడు అస్తమించెను. గనుక యేసు సిలువపై మరణించినప్పుడు సబ్బాతు అంతమాయెను. "దేవుడు వ్రాతరూపకమైన ఆజ్ఞలవలన మనమీద ఋణముగాను మనకు విరోధముగాను ఉండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టి దానిమీద చేవ్రాతను తుడిచివేసి మనకు అడ్డము లేకుండ దానిని ఎత్తివేసెను" (కొలస్స 2 : 14).

(సశేషము)

---

## శ్రమలలో నుండి కలుగు మేలు

మానవుల హింసలలో నుండి శోధనలలో నుండి మేలు కలుగునని వారు ముందుగనే చూడగలిగితే ఎంత బాగుండును! ఐగుప్తులో యోసేపు చెరసాలలో వేయబడి యుండగా దానిని గూర్చి ఆలోచించుటకు అతనికి కావలసినంత సమయముండెను. గాని అప్పుడు అతనికి బహుశ జవాబు దొరకక యుండ వచ్చును. అతని శోధనలు, బాధలు తన మేలుకొరకు తన ప్రజల రక్షణకొరకు ఏలాగు జరిగెనో అట్లే ఈనాడు కూడ దేవుని ఆశీర్వాదములు మనకు మరుగై వచ్చును. తమ అనుభవమును బట్టి నేర్చుకొనినవారి సాక్ష్యమును ఈ దిగువ గమనించుము:

దావీదు: "నేను నీ కట్టడలను నేర్చుకొనునట్లు శ్రమ నొందియుండుట నాకు మేలాయెను" (దా. కీర్త 119:71).

యోబు: "నేను నడుచు మార్గము ఆయనకు తెలియును. ఆయన నన్ను శోధించిన తరువాత నేను సువర్ణమువలె కనబడుదును" (యోబు 23:10).

పౌలు: "క్రీస్తుతోకూడ మహిమ పొందుటకు ఆయనతో శ్రమపడిన యెడల క్రీస్తుతోడి వారసులము. మన యెడల ప్రత్యక్షము కాబోవు మహిమ యెదుట ఇప్పటికాలపు శ్రమలు ఎన్నతగినవి కావని యెంచుచున్నాను" (రోమా 8:17, 18).

యాకోబు: "మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించును" (యాకోబు 1:3).

పేతురు: "క్రీస్తు మహిమ బయలు పరచబడి నప్పుడు మీరు మహానందముతో సంతోషించు నిమిత్తము క్రీస్తు శ్రమలలో మీరు పాలివారై యున్నంతగా సంతోషించుడి" (1 పేతురు 4:13).

హెబ్రీ లేఖకుడు: "మరియు ప్రస్తుతమందు సమస్త శిక్షయు దుఃఖకరముగా కనబడునేగాని సంతోషకరముగా కనబడదు. అయినను దానియందు అభ్యాసము కలిగినవారికి అది నీతియను సమాధానకరమైన ఫల మిచ్చును" (హెబ్రీ 12:11).

నీచుట్టు కారుమేఘము లున్నప్పుడు తుపానులు తీవ్రముగా యున్నప్పుడు దేవుని యీ మాటలను జ్ఞాపక ముంచుకొనుము. ఈనాటి శ్రమలవలన కలుగు మేలును గూర్చి ఆలోచించుము. "మేము దృశ్యమైన వాటిని చూడక అదృశ్యమైన వాటినే నిదానించి చూచుచున్నాము గనుక క్షణమాత్రముండు మా చులకని శ్రమ మా కొరకు అంతకంతకు ఎక్కువగా నిత్యమైన మహిమ భారమును కలుగ జేయుచున్నది. ఏలయనగా దృశ్యమైనవి అనిత్యములు; అదృశ్యమైనవి నిత్యములు" (2 కొరింథీ 4:17, 18).

—W. T. హేమిల్టన్

---

గమనిక: మీరు మాకు వ్రాయునప్పుడు గాని, అడ్రసులో మార్పు వచ్చినప్పుడు గాని లేదా మాకు కానుకలను పంపునప్పుడు గాని మీ అడ్రసు ప్రక్కన ఉన్న నంబరును దయచేసి వ్రాయండి.

# దేవుడు అసహ్యించుకొనును...

## ( *God Hates...* )

మనము దేవుని ప్రేమను గూర్చి, కృపను గూర్చి లేక దయను గూర్చి తరుచు వినుచుందుము గాని దేవుడు అసహ్యించుకొనునను సంగతిని బహు అరుదుగా విందుము. గాని దేవుడు అసహ్యించుకొనును.

"యెహోవాకు అసహ్యములైనవి ఆరు గలవు, ఏడును ఆయనకు హేయములు. అవేవనగా, అహంకార దృష్టియు, కల్లలాడు నాలుకయు, నిరపరాధులను చంపు చేతులును, దుర్యోచనలు యోచించు హృదయమును, కీడు చేయుటకు త్వరపడి పరుగులెత్తు పాదములును, లేనివాటిని పలుకు అబద్ధసాక్షియు, అన్నదమ్ములలో జగడములు పుట్టించువాడును" (సామె 6:16-19).

దేవుడు పవిత్రుడు, పరిశుద్ధుడు, నీతిమంతుడు గనుక ఆయన అబద్ధములను అబద్ధములాడుటను వ్యతిరేకించును, ద్వేషించును. మనము కుటుంబ సభ్యులతోను, పనిచేయువారితోను, ప్రభుత్వాధికారులతోను లేదా మరెవరితోను కూడ అబద్ధ మాడినప్పుడు దేవుడు అసహ్యించుకొనును. మనము దేవునితోను, మనకుగా మనతోను అబద్ధము లాడుటను దేవుడు అసహ్యించుకొనును.

అబద్ధమాడుట మంచిదికాదని మనందరికి తెలియును. అయితే కొన్నిసార్లు మన ఉద్దేశములు వేరుగా ఉన్నను వాటికి భిన్నమైన వాటిని చెప్పుచుందుము. మన మీలాగు చేసినప్పుడు నేరుగా మనము అబద్ధ మాడకపోయినను, మనము చెప్పినవారి హృదయములో వేరే అభిప్రాయమును కలుగజేతుము. వారిని మోసగింతుము. ప్రజలను మోసగించుట పాపము (రోమా 1:23-32 చదువుము).

దేవుడు అబద్ధమును అసహ్యించుకొనును. అబద్ధమును నీవుకూడ ద్వేషించవలెను. అబద్ధములు అబద్ధము లాడుటవలన ఒకడు నశిం

చును. "పిరికివారును, అవిశ్వాసులును, అసహ్యులును, నరహంతకులును, వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాధకులును అబద్ధికులందరును అగ్ని గంధకములతో మండు గుండములో పాలు పొందుదురు; ఇది రెండవ మరణము" (ప్రకటన 21:8). అబద్ధముల వలన ఒకడు పరలోకము చేరలేకపోవును. "గొఱ్ఱెపిల్ల యొక్క జీవగ్రంథమందు వ్రాయబడినవారే దానిలో ప్రవేశింతురుగాని నిషిద్ధమైన దేదైనను అసహ్యమైన దానిని అబద్ధమైన దానిని జరిగించువాడైనను దానిలోనికి ప్రవేశింపనే ప్రవేశింపడు" (ప్రకటన 21:27).

అబద్ధమును దేవుడు ఎందుకు అసహ్యించుకొనును ? అబద్ధములు చెప్పుట పాపము. అవి మనలను పాపము నుండి దూరము చేయలేవు. మనము ఎల్లప్పుడు సత్యమునే చెప్పుచు, సత్యమును ప్రేమించవలెను. దేవుని వాక్యమందున్న సత్యము మాత్రమే మనలను పాపము నుండి రక్షించగలదు. యేసు ఇట్లనెను: "మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులై యుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును" (యోహాను 8 : 31).

—మార్క్ బర్డ్

---

## బాప్తిస్మమును గూర్చిన 24 ప్రశ్నలు, జవాబులు

### *(24 Questions & Answers about Baptism)*

1. బాప్తిస్మమును గూర్చి నేను లక్ష్యము కలిగియుండవలెనా?

అవును. బాప్తిస్మము ఒక బైబిలు అంశము. లేఖనములలో అది క్షమాపణతో మిళితము చేయబడియున్నది (మార్కు 16:16, I పేతురు 3:21). అది బైబిలులో చెప్పబడినది, రక్షణతో మిళితము చేయబడినది గనుక అది ప్రాముఖ్యమైనది.

2. బాప్తిస్మము దేవుని ఆజ్ఞా?

అవును. కొర్నేలీకి బోధించినప్పుడు పేతురు బాప్తిస్మమును గూర్చి వారి కాజ్ఞాపించెను (అపొ.కా. 10:43). పెంతెకొస్తు నాడు ప్రజలు బాప్తిస్మము పొందవలెనని అతడు ఆజ్ఞాపించెను (అపొ.కా. 2:33). బాప్తిస్మము పొందవలెనని సౌలు ఆజ్ఞాపింపబడెను (అపొ.కా. 22:16). దాని అవుసరత యున్న వారి కందరికి అది ఈ నాడు ఒక ఆజ్ఞయే.

3. బాప్తిస్మము దేవుని ఆజ్ఞయైన యెడల అది మానవులకు ఎల్లప్పుడు ఆజ్ఞాపించబడెనా?

లేదు. పాతనిబంధనలో అట్టి ఆజ్ఞ లేదు. యోహాను, యేసుల కాలమువరకు మానవులకు బాప్తిస్మమును గూర్చి ఆజ్ఞాపింపబడ లేదు (మత్త 3:6, యోహాను 4:2).

4. బాప్తిస్మము ఆజ్ఞాపింపబడిన యెడల అది ఎప్పుడైనను విరమించబడెనా?

లేదు. సమస్తజనులకు బోధించుడి యని యేసు తన అపొస్తలులకు ఆజ్ఞ యిచ్చినప్పుడు బోధించిన వారికి వారు బాప్తిస్మమియ్యవలెనని ఆయన వారికి చెప్పెను (మత్తయి 28:19). సువార్త బోధింపబడినంతకాలము బాప్తిస్మము ఇచ్చుట జరుగుచునే యుండును.

5. బాప్తిస్మమనగా యేమిటి?

గత పాపముల క్షమాపణకొరకు నీటిలో ముంచబడుట అది (అపొ.కా. 10:47; 2:38). అది ఒక సమాధి (రోమా 6:4; కొల 2:12). బాప్తిస్మము అను పదమునకు ముంచుట యని అర్థము. క్రొత్త నిబంధన కాలములో బాప్తిస్మము పొందిన వారు బాప్తిస్మము పొందుటకు నీటిలోనికి దిగిరి, బాప్తిస్మము పొందిన తరువాత నీటిలోనుండి వెడలి వచ్చిరి (అపొ.కా.

8:38, 39). ముంచడమును గూర్చిన సందేహము ఏమియు లేదు. బాప్తిస్మమునందు విశ్వసించిన వారందరు దాని నంగీకరింతురు.

6. బాప్తిస్మమిచ్చు వివిధ పద్ధతులున్నవా?
లేవు. అట్టి వాటినిగూర్చి బైబిలు ఏమియు చెప్పుటలేదు. మారుమనస్సు పొందిన విశ్వాసి నీటిలో ముంచడము బొందినప్పుడు బాప్తిస్మము పొందును. బాప్తిస్మము పొందే స్థలము, పద్ధతులు చెప్పబడలేదు.

7. చిలకరింపు బాప్తిస్మమా?
కాదు. గ్రీకు భాషలో బాప్తిస్మము, చిలకరింపు అనునవి వివిధ పదములు. అవి బాప్టిజో, రేంటీజో అనునవి. అవి ఒకటి కావు. బైబిలులో చిలకరింపు ఆజ్ఞాపింపబడినట్టియు, ఆచరింప బడినట్టియు, సందర్భములు ఏమియు లేవు. చిలకరింపు బాప్తిస్మము యొక్క ఒక రూపము కాదు. (మిగతా వచ్చే సంచికలో)

---

*From*
SATYA WAKKU
P.O. Box 80
KAKINADA–533 001

Printed Book only

To

..............................
..............................
..............................
..............................